విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-ఏలూరు: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్/ హెచ్ఐవిపై అవగాహన కలిగించే కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ సిసి క్యాడెట్లు, విద్యార్థినీ విద్యార్థులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వాలంటీర్లను, సర్.సిఆర్ రెడ్డి కళాశాల ఎన్ సిసి క్యాడెట్లు, వివిధ కళాశాలల ఎన్ సిసి క్యాడెట్లను విద్యార్థినీ విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజహితం కోసం చేసే ఇటువంటి కార్యక్రమాల్లో యువత ప్రధాన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడిన వారిపట్ల వివక్షత చూపకుండా వారిపై ఆదరణ చూపుతూ పూర్తిస్థాయి జీవితాన్ని అందించే విధంగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్డీఓ ఎన్ఎస్ కె ఖాజావలి, డిఇఓ శ్యామ్ సుందర్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ రాకాడ మణి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: దివ్యాంగుల సామర్థ్యాన్ని గుర్తించి ఉన్నతస్థాయిలో రాణించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ఈ నెల 5న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏలూరు జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇండోర్ స్టేడి యంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల ఆటల పోటీలను జ్యోతి ప్రజ్వలనచేసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. ఈ పోటీల్లో 10 దివ్యాంగుల సంక్షేమ పాఠశాలలతోపాటు 500 మంది దివ్యాంగులు క్రీడాపోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఒలింపిక్స్ మాదిరిగానే విభిన్న ప్రతిభావంతులకు నిర్వహించే పారా ఒలింపిక్స్‌లో పాల్గొనే దిశగా విభిన్న ప్రతిభావంతులు తమ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. నగరంలో కొన్ని గోడ లపై పెయింటింగ్స్ వేయడం జరుగుతుందని,ఇండోర్ స్టేడియం ప్రహరీ గోడమీద కూడా జాతీయస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు క్రీడాకారులు, విభిన్న ప్రతిభావంతులైన క్రీడాకారుల ఫొటోలతో పెయింటింగ్ వేయించాలని ఇందుకు అవసరమైన నిధులు కూడా ఇస్తామన్నారు ఈ నెల 15 నుంచి ఆడుదాం..ఆంధ్ర క్రీడోత్సవాలు సచివాలయం స్థాయినుంచి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహిం చడం జరుగు తుందన్నారు. దివ్యాంగులు తమకు జిల్లాస్థాయిలో ఒకేచోట క్రీడోత్సవాల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్డీఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాకాడ మణి, జిల్లా విద్యాశాఖాధికారి శ్యామ్ సుందర్, ఇతర సంఘనాయకులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

- జాయింట్ కలెక్టర్ బి లావణ్య వేణి

విశాలాంధ్ర-ద్వారకా తిరుమల : స్పందన దరఖాస్తులు రీ ఓపెన్ కాకుండా నాణ్యమైన రీతిలో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి అధికారు లను ఆదేశించారు. ద్వారకా తిరుమలలోని కాపు కల్యాణ మండపంలో శుక్రవారం 'జగ నన్నకు చెబుదాం..' కార్యక్ర మంలో స్థానిక శాసనసభ్యులు తలారి వెంకటరావుతో కలిసి ప్రజల నుండి వినతులను స్వీక రించి, వాటి పరిష్కారానికి అక్కడి కక్కడే అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ స్పందన అర్జీల పరిష్కార విధానంపై ప్రజలు సంతృప్తి చెందని కారణంగా దరఖాస్తులు రీ ఓపెన్ అవుతున్నా యన్నారు. శాసనసభ్యులు తలారి వెంకటరావు మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందిం చేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీ ఏ, గృహనిర్మాణ శాఖల పీడీలు విజయరాజు, కె. రవికుమార్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి వై. రామకృష్ణ, డ్వామా పీడీ రాము, పశుసంవర్ధక శాఖ జేడీ నెహ్రూ బాబు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ అద్దయ్య, తహసీల్దార్ సతీష్, ప్రభృతులు పాల్గొన్నారు.

ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-ద్వారకా తిరుమల : ప్రభుత్వం అందిస్తున్న బియ్యంలో పూర్తి పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ బియ్యమని వాటిని ప్రజలు తప్ప కుండా వాడాలని జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి విజ్ఞప్తి చేశారు. ద్వారకాతిరుమలలో శుక్రవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం అనంతరం ద్వారకా తిరుమలలో ఎండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీని ఆకస్మికంగా తనిఖీ చేసి, రేషన్ పంపిణీని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ పేదప్రజలకు పౌష్టికాహార లోపం లేకుండా ఉండేలా రేషన్ బియ్యం లో ఫోర్టిఫైడ్ కెర్నెల్స్ కలిపి అందిస్తున్నామని, ప్రజలు రేషన్ బియ్యాన్ని వాడి పోషకాహార లోపాన్ని తొలగించుకోవాలన్నారు. ప్రతీ ఎండియు వాహనం రేషన్ బియ్యాన్ని లబ్ధిదారుని ఇంటివద్దకు వీళ్ళు అందించాలని, కందిపప్పు 67 రూపాయలకు, గోధుమపిండి 16 రూపాయలకు, అరకేజీ పంచదార అందిస్తున్నామన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.ఎస్. సత్యనారాయణరాజు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ అద్దయ్య , తహసీల్దార్ సతీష్, డిప్యూటీ తహసీల్దార్ కుమార స్వామి, ప్రభృతులు ఉన్నారు.

పోలీస్ సిబ్బంది దృఢంగా ఉండాలి

- ఎస్పి యు. రవి ప్రకాష్

విశాలాంధ్ర -భీమవరం టౌన్: పోలీస్ సిబ్బంది ఎప్పుడు శారీర కంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించ గలమని, ఎస్పి సిబ్బందికి సూచించారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డ్ వద్దగల గ్రౌండ్‌లో పోలీస్ పరేడ్ నిర్వహించారు. అనంతరం ప్రతి పోలీస్ ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలని అన్నారు. సిబ్బందికి ఫిజికల్ ప్రొఫిషియన్సీ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఏవి సుబ్బరాజు, ఏఆర్డిఎస్ పిఎంవివి సత్యనారాయణ పాల్గొన్నారు.

భీమవరం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.12 (1744533) / 2019/ డి.జి. తేది : 30-11-2023

భీమవరం పురపాలక సంఘ పట్టణ పరిధి పురపాలక సంఘములో **షార్టు టెండరు నోటీసు నెం. 12(1-7) /BHI/ జనరల్/2023-24/E1/E2** లోని జనరల్ ఫండ్స్ నుండి 7 పనులకు సంబంధించి **రూ.24.76 లక్షలకు** గాను ఇ- **ప్రొక్యూరుమెంటు ద్వారా టెండర్లు జి.వో.ఎమ్.ఎస్ నెం : 94** లేక దానిపై ఇతర అనుబంధ జి.వోల ప్రకారం రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. మిగిలిన వివరములు ఇప్రొక్యూరుమెంటు మార్కెట్టు www.tender.apeprocurement.gov.in లేదా కమీషనరు, భీమవరం పురపాలక సంఘం, ప.గో.జిల్లా (**సెల్: 9849906540, 9849906543**) వారిని సంప్రదించగలరు.

కమీషనరు,
భీమవరం పురపాలక సంఘం

పేదలపై దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిని శిక్షించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం రూరల్ మండలం కొత్త పూసలమర్రు గ్రామంలో గత 15 సంవత్సరాలుగా గ్రామకంఠం భూమిని పేదవారికి అమ్ముకుంటూ దారి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న గ్రామపెత్తందారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గ్రామంలోని రెండు ఎకరాల పైగా ఉన్న ప్రభుత్వ పంచాయతీ గ్రామకంఠం స్థలాన్ని ఆక్రమించుకొని పేదలకు అమ్ముకుంటూ వారికి దారి ఇవ్వకుండా స్థలం కొన్న వారిపై దౌర్జన్యానికి పూనుకుంటు న్నారని ఇది చాలా అన్యాయమని భీమారావు అన్నారు. శుక్రవారం కొత్తపూసలమర్రులోని స్థలాన్ని ఆయన సిపిఐ బృందంతో వచ్చి పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ స్థలం విషయంలో అనేక రకాలుగా ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించు కుంటున్నప్పటికీ పేదలకు న్యాయం జరగలేదని అక్కడ పెత్తందారులు ప్రజా ప్రతినిధులు అండగా నిలిచి పేదవారికి అన్యాయం చేస్తు న్నారని అన్నారు. దీనిపై ప్రస్తుతం న్యాయ పోరాటం జరుగుతున్నప్పటికీ దారి విషయంలో రాకపోకలకు ఆటంకం కల్పిస్తున్నందున అక్కడ ఉన్నవారు ఆవేదనకు గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఇక్కడ పేదవారికి న్యాయం చేయాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎం.సీతారాం ప్రసాద్, నాయకులు దొమ్మేటి నాగరాజు, తిరుమాని కామేశ్వరరావు, వాటాల రాధాకృష్ణ, బస్వాని కృష్ణ, బస్వాని వెంకటేశ్వర్లు, మోకా సావిత్రి, పి.రాంబాబు, బస్వాని ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ఓట్ల నమోదు, సవరణలు

- జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలో ఓటు నమోదు, ఓటర్ల జాబితాలో మార్పు, చేర్పులకు సంబంధించి 2, 3 తేదీల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమాన్ని శని, ఆదివారాల్లో అన్ని పోలింగ్ స్టేషన్లలో సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. అక్కడ బూత్ లెవెల్ అధికారులు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. జిల్లాలో 20 మండలాలు, 6 మున్సిపాలిటీలలో పోలింగ్ బూత్ లు ఉన్నాయని ఆయా ప్రాంతాల వారిగా ఓటర్లు అంతా వెళ్ళి తమ ఓట్లు పరిశీలించు కోవాలని ఆమె కోరారు. ఇంట్లో ఒకరు వెళ్ళిన కుటుంబ సభ్యుల ఓట్లు వున్నాయో లేవో తెలుస్తుందన్నారు. కొత్త ఓటు నమోదుకు ఫారం-6 లోను, ఓటు తొలగింపు, మరణించిన లేదా ఒక వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉన్నవారికి, శాశ్వత బదిలీ అయిన వారి కోసం ఫారం-7 ను తీసుకుని వివరాలు నమోదు చేసి ఇవ్వాలన్నారు. ఓటరు లిస్టులోని అన్ని రకాల సవరణలతో పాటు ఓట్ల బదిలీ చేసుకోవడానికి ఫారం-8 పూర్తి చేయాలన్నారు. పూర్తి చేసిన ఎన్నికల దరఖాస్తులతో పాటు సంబంధిత రికార్డులు జతచేసి బూత్ లెవెల్ అధికారులకు అందజేయాలన్నారు. రెండ్రోజుల పాటు జిల్లాలో అన్ని పోలింగు కేంద్రాల వద్ద జరిగే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆ ప్రకటనలో కోరారు.

గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని తహసీల్దార్ జెవి సుబ్బారావు తెలి పారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో నవ రత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మెగా కంప్లీషన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2135 ఇళ్ళు మంజూరు కాగా 664 ఇళ్ళ నిర్మాణం పూర్తి కావలసి వుందని ఆయన తెలిపారు. నిర్మాణం చేపట్టిన ఇళ్ళు రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ మంగా కుమారి,హౌసింగ్ ఏఆర్ జి రాధాకృష్ణ, ఎపిఒ శ్రీనివాస్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

168 మందికి భూపట్టాల పంపిణీ

విశాలాంధ్ర - కలిదిండి: 168 మంది లబ్ధిదారులకు భూపట్టాలు అందజేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం నందు అసైన్మెంట్ భూ పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భూ సమస్యల పరిష్కారానికి శాశ్వత భూ హక్కు పట్టాలు కల్పిస్తున్నారని తెలిపారు. మండలంలో పెద్దలంక, కోరుకొల్లు, తాడినాడ, కొండంగి గ్రామాలలో 168 మంది లబ్ధిదారులైన రైతులకు 291 ఎకరాలకు శాశ్వత భూహక్కు పట్టాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోర్ర. సత్యవతి, ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీలు కనకదుర్గారాణి, నాగలక్ష్మి, సర్పంచి మసి ముక్కుల. మారుతి ప్రసన్న, పిఎసిఎస్ చైర్మన్ వడుపు.రామారావు, నామాని. అన్నవరం, మహాదేవ. విజయబాబు, తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం ప్రత్యేకాధికారిగా భీమవరం ఆర్డీఓ కె.శ్రీనివాసులు రాజు

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం పురపాలక సంఘం నూతన ప్రత్యేకా ధికారిగా భీమవరం ఆర్డీఓ కె.శ్రీనివాసులు రాజు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, తన సిబ్బందితో కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి ఆర్డీఓ కు శుభాకాంక్షలు అందచేశారు. కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONORABLE XI ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL KRISHNA AT GUDIVADA

I.A. No. 1116 / 2019 IN
M.V.O.P. No. 409 / 2010

Between:
M/s. United India Insurance Co. Ltd.,
Rep. by its Manager - **Petitioner**
And
Kandula Chinna Kumari and 6 others - **Respondents**

Notice

To
1. **G.Kondala Rao,** S/o. Venkateswararao, Hindu, aged about 45 years, driver, R/o. Patamata, Vijayawada, Krishna now NTR district. **(R6)**
2. **K.Bhaskara Navaneetha Krishna Rao,** S/o. Narayanarao, Hindu, aged not known, Business, R/o. Agiripalli Village and Mandal, Krishna District now Eluru Dist. **(R7)**

Please take notice that the Petitioner filed the above number petition against **1 to 7** respondents and the said matter is posted to **04-12-2023** for your appearance. Hence you may appear before the said court on **04-12-2023 at 10:30 am** by person or through Advocate, otherwise the case will be set exparte against you and the case will be decided in your absence.

//By order of the court//

Boddula Bala Subrahmanyam,
M.B.A., L.L.B.
Advocate, Gudivada.

CHANGE OF NAME

I, BALAM SRINIVAS, S/o. VENKANNA, Resident of H.No.10-73/1, Upparagudem, Garagaparru Village, Palakoderu Mandal, W.G.Dist, Andhra Pradesh-534186 do hereby inform to the public that my name **BALAM SREENIVAS (Old Name)** has been changed as **BALAM SRINIVAS (New Name)** Today onwards use my new name for all further Transactions.

పత్రికా రంగానికి వానపల్లి సేవలు చిరస్మరణీయం

ప్రథమవర్ధంతి సభలో వక్తల నివాళి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: నాలుగు దశాబ్దాల పాటు వివిధ పత్రికల్లో విలేఖరిగా సేవలు అందించిన వానపల్లి సుబ్బారావు సేవలు చిరస్మరణీయమని, ప్రెస్‌క్లబ్ వ్యవస్థాపకునిగా, ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర నాయకు నిగా జర్నలిస్టుల సంక్షేమా నికి నిరంతరం కృషి చేసారని, పలువురు వక్తలు ఘనంగా నివాళులు అర్పించారు. సీనియర్ పాత్రికేయుడు వానపల్లి సుబ్బారావు ప్రథమ వర్ధంతి ఏపీయూడబ్ల్యూజే, ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం కపర్ది భవన్‌లో అధ్యక్షుడు తమ్మిసెట్టి రంగసురేష్ అధ్యక్షతన జరిగింది. రంగసురేష్ మాట్లాడుతూ వివిధ పత్రికల్లో విలేఖరిగా, సుదీర్ఘకాలం పనిచేసిన వానపల్లి కొత్త తరం పాత్రికేయు లకు మార్గదర్శిగా వ్యవహరించేవారన్నారు. ఐజేయూ జాతీయ కార్యదర్శి డి.సోమ సుందర్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా వానపల్లితో తన ఉద్యమానుబంధం కొనసాగుతూ వచ్చిందని, వృత్తిలో, ఉద్యమంలో, పట్టణంలో పలుసంస్థల కార్యకలాపాల్లో ఇద్దరం కలిసిమెలిసి పని చేశామని గుర్తు చేసుకున్నారు. వివిధ వర్గాలనుండి పాత్రికేయులకు బెదిరింపులు వచ్చినా, దౌర్జన్యాలు జరిగినా వానపల్లి నిలదీసేవారని, అలాంటి సందర్భాల్లో పాత్రికేయు లందరం ఐక్యంగా పోరాడి జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుంటూ వచ్చామని సోమసుందర్ గుర్తు చేశారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ కార్యదర్శి ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ పాత్రికేయులకు మంచి చెడ్డలు చెప్పే పెద్దతరం వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. వృత్తిలో వానపల్లి పాటించిన విలువలను నేటితరం కొనసాగించాలని కోరారు.ప్రెస్ క్లబ్ పూర్వాధ్యక్షుడు చిక్కాల రామకృష్ణ, ప్రెస్ క్లబ్ కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు, సీనియర్ పాత్రికేయులు చిట్యాల రాంబాబు, తేతలి గంగాధర రెడ్డి, ఆలమండ వెంకట నరసింహారావు, కోలాటి మోషేబాబు, ఎన్.వెంకటరావు, ఆకుల నవదుర్గా ప్రసాద్, రొక్కాల నాగబుజ్జి , వానపల్లి సుబ్బారావు కుమారుడు వానపల్లి దేవేంద్ర ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ వానపల్లి సుబ్బారావుతో తమకు గల అను బంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత వానపల్లి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చింతకాయల బాబూరావు, పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాత్రికేయులు పుష్పాంజలి ఘటించారు.

ఏఐటీయూసీ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-చింతలపూడి: ఈ నెల 9,10 తేదీలలో ఏలూరులో జరిగే ఏఐటియుసి జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి చింతలపూడి ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు తొర్లపాటి బాబు, కంకిపాటి బుచ్చిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ఏఐటీయూసీ ఏరియా సమితి సమావేశం తొర్లపాటి బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బాబు,బుచ్చిబాబు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారతదేశ స్వతంత్ర పోరాటంలో భాగంగా 1920 అక్టోబర్ 31న ఏర్పడిన తొలి కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. కార్మికుల శ్రమ శక్తి దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి అనేక చట్టాలను సాధించడంలో ఏఐటీయూసీ పాత్ర ఘనమైనదన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ చింతలపూడి మండలం అధ్యక్ష కార్యదర్శులు గంధం అంజమ్మ, రాచప్రోలు మరియమ్మ మాట్లాడుతూ అంగన్వాడి సమస్యల మీద ఈనెల 8 నుంచి జరిగే రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఈనెల మూడో తేదీన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా ప్రథమ మహాసభ చింతలపూడి పట్టణంలో జరుగుతుందని దీనిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రథమ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఏరియా కౌన్సిల్, ఏరియా ఉపాధ్యక్షులు కంచర్ల గురవయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చేపల్లి శ్రీనివాసరావు, ముఠా కార్మికులు రాంప్రసాద్, వీరబాబు, అప్పారావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

భూ పోరాట సదస్సు కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-టి నరసాపురం: ఈ నెల 4వ తేదీన కామవరపుకోటలో జరిగే భూ పోరాట సదస్సును జయప్రదం చేయాలని ఏఐటి యుసి చింతలపూడి ఏరియా గౌరవ అధ్యక్షులు టివిఎస్ రాజు పిలుపునిచ్చారు. భూ పోరాట సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ టి నరసాపురం మండలంలోని బొర్రంపాలెం, మక్కినవారిగూడెం, మద్యాహ్నపు వారి గూడెం, అప్పలరాజు గూడెం, బండివారి గూడెం,టి నరసాపురం గ్రామాల్లో శుక్రవారం పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. మక్కినవారిగూడెం గ్రామంలో ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలో కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సదస్సుకు పేదలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండముచ్చు శ్రీనివాసరావు, కాళహస్తి సుబ్బారావు, మక్కిన పుల్లా రావు,వల్లెం వెంకటేశ్వరరావు, కొప్పుల సతీష్, బయ్యగాని ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

నేడు,రేపు ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన

విశాలాంధ్ర -ఏలూరు: జిల్లాలో 18-19 మధ్య వయస్సు కలిగిన యువతను గుర్తించి ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారికి వివరించారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించిన (డ్రాఫ్ట్ పబ్లికేషన్) రోజున పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ప్రత్యేకంగా 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫారమ్‌లు, ఎస్ఎస్ఆర్- 2024 సమయంలో స్వీకరించిన ఫారమ్‌లు, అనోమలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, పెండింగ్ ఉన్న రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఈరోల్‌పై రిపోర్ట్‌లు, ఎపిక్ కార్డుల జనరేషన్ పంపిణీ, పీఎస్ఈలు, డీఎస్ఈలు, నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారుల నియామకం, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ , రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్షించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో 18-19 వయస్సు నిండిన యువతను గుర్తించేందుకు జూనియర్, ఇతర కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి 16 మంది నోడల్ అధికారులను, 206 మంది సెక్టార్ అఫీసర్లను, 206 మంది సెక్టార్ పోలీస్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, ఇఆర్ఓలైన నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, ఏలూరు ఆర్డీఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. మహేశ్వరరావు

విశాలాంధ్ర-భీమవరం: హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ పూర్తి అవ గాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. మహేశ్వరరావు తెలి పారు. శుక్రవారం స్థానిక ఏరియా ప్రభుత్వ హాస్పటల్ నుండి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం హెచ్ఓ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్ఐవి సోకకుండా ఎన్నో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. సోకిన వారికి ఎన్నో సంక్షేమ, ఆరోగ్య కార్యక్ర మాలు అందిస్తుందని సద్వినియోగం చేసుకోవా లన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసకాకుండా ఉండాలని, హెచ్ఐవి, ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. వీరా స్వామి, ఏఆర్టి వైద్యాధికారి డాక్టర్ బి.ప్రసాదు, తణుకు బ్లడ్ బ్యాంకు అధినేత, ఏఆర్టి కౌన్సిలర్ శ్రీనాథ్, పలువురు వైద్యాధికారులు, కెవైయస్ యస్ యన్జివో సిబ్బంది, హాస్పటల్ సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, కెజిఆర్ఎల్ విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-ఏలూరు: ఏ.ఆర్.టి సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి ప్రపంచ ఎయిడ్స్ దినోత్స వం సందర్భంగా హెచ్.ఐ.వి,ఎయిడ్స్ నిర్మూలన, ఏ.ఆర్.టి. చికిత్స పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఆగ్నెస్ విజయ, ఆర్ ఎం ఓ. డా. ప్రసాద్ రెడ్డి, ఏ.ఆర్.టి సెంటర్ నోడల్ ఆఫీసర్ డా. రఘువీర్ త్యాగి, పీడీయాట్రిషన్ డాక్టర్ పి. శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. ఆగ్నెస్ విజయ మాట్లాడుతూ హెచ్.ఐ.వి,ఎయిడ్స్ లేని సమాజం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ బాధితులకు ఏ.ఆర్.టి సేవలు ఉచితంగా అందించనున్నట్టు తెలిపారు. అనంతరం సుమారు 200 రోగులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.టి వైద్య సిబ్బంది మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ యు.వి. శాస్త్రి, డాక్టర్ జె.బి. ఫ్లోరెన్స్, డాక్టర్ కే.జగదీశ్వరరావు, డేటా మేనేజర్స్ సి.హెచ్.శామ్యూల్ క్రిస్టోఫర్, వి.హరి బాబు, కౌన్సిలర్స్ హర్ష వర్ధన్, మేరీ జాన్ ప్రసాద్, స్టాఫ్ నర్స్ సుధా దేవి, కేర్ కోఆర్డినేటర్ రవితేజ ల్యాబ్ టెక్నిషియన్స్ అశ్విని కుమార్, ఐ.రాఘవేంద్రరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు ప్రమాదాల నివారణకు జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : ఆటో చోదకులు ప్రమాదాల నివారణకు అత్యంత జాగ్రత్త వహించాలని జిల్లా రవాణా అధికారి టి. ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో జిల్లా రవాణా అధికారి టి.ఉమా మహేశ్వరరావు భీమవరం పరిధిలోని ఆటో యూనియన్ నాయకులు, ఆటో చోదకులతో అవగాహన సదస్సును నిర్వహించి, వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డి.టి.ఓ మాట్లాడుతూ ఆటో చోదకులు డ్రైవింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్త లపై అవగాహన కల్పించారు. వివిధ సందర్భాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను చోదకులకు చూపించి వాటిమీద పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకట రమణ,కే.ఎస్.ఎన్ ప్రసాద్, ట్రాఫిక్ సిఐ సి.దాసు, ఆటో యూనియన్ అధ్యక్షులు ఇంటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నేటి నుంచి వికసిత్ భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలో శనివారం నుండి వివిధ మండలాల్లో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల వివరాలను జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతిరోజు ఉదయం గం.10నుండి మధ్యాహ్నం 2 వరకు, మధ్యాహ్నం గం.2నుండి సాయంత్రం 5 వరకు షెడ్యూల్లో తెలిపిన గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను తెలియజెప్పడంతో పాటు, ఇప్పటికే లబ్ధి పొందిన వారి నుండి అభిప్రాయ సేకరణ తీసుకోనున్నామన్నారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో జిల్లా పంచాయతీ అధికారి కోరారు.

వరప్రసాద్‌కు జాషువా పురస్కారం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గుర్రం జాషువా పురస్కారం, క్రైస్తవ సాహిత్య అకాడమీ అందించిన వచన రచన సామ్రాట్ పురస్కారం, ఒంగోలు పట్టణంలో కళా మిత్ర పురస్కారం అందుకున్న సందర్భంగా కొయ్యలగూడెం పట్టణానికి చెందిన తెలుగు కవి, కవి విమర్శకుడు, పూటుకూరి వరప్రసాద్ ను ఉపాధ్యాయులంతా కలిసి పోలవరంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ వరప్రసాద్ చేస్తున్న విద్యాపరమైన సేవలకు గాను, పాఠ్యపుస్తక రచయితగా,అమెరికా, సింగపూర్, మలేషియా, మారిశియాస్,దేశాలలో మా బడి పాఠశాల ఆన్లైన్లో తెలుగు చదువుతున్న విద్యార్థుల కోసం 6 సెమిస్టర్ల పాఠాలు తయారు చేయగా వాటిని వేలాదిమంది విద్యార్థులు చదువుతున్నారని, సర్వ శిక్ష అభియాన్ ద్వారా హై స్కూల్ స్థాయిలో తొమ్మిదవ తరగతి పాఠ్యపుస్తకాలలో ప్రధాన భూమిక పోషించారని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని చూడామణి, ఆర్ పి. తులసి ప్రసాద్, చింతపల్లి సత్య నారాయణ, రాంబాబు, బలరం, సత్యనారాయణ మూర్తి, నాగకృష్ణ, ఏసు రత్నం, నియోజకవర్గంలో ఉన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇళ్ళ నిర్మాణం వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - లింగపాలెం : జగనన్న ఇళ్ళ నిర్మాణాలు వేగవంతంగా చేసేందుకు లింగపాలెంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణశాఖ ఎఇ అధ్యక్షత వహించారు. ఎంపిడిఓ ఆశీర్వాదం, తహశీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ ఈ సమీక్షలో పాల్గొని సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులకు, వెలుగు, ఉపాధి సిబ్బందికి సూచనలు చేశారు. జనవరి నెలాఖరుకు 463 ఇళ్ళను నిర్మించాలని లక్ష్యంగా ఉన్నతాధికారులు నిర్దేశించారని, వీటి నిర్మాణాలను పూర్తి చేయాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని సూచించారు. ప్రభుత్వం 2.15 లక్షలు నిధులు ఒక్కొక్క ఇంటికి కేటాయించిందని, వీటిలో 35 వేలు స్వయం సహాయక సంఘాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తామని అన్నారు. 90 రోజులు పని దినాలు ఉపాధి పథకం ద్వారా కల్పించినట్టు పేర్కొన్నారు. నిర్దేశించిన లక్ష్యాన్ని రెండు నెలల్లోగా పూర్తి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దీనిపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

పలు కళాశాలల్లో ఎయిడ్స్ డే

విశాలాంధ్ర -భీమవరం: డి.యస్.ఆర్. కళాశాల ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళా శాల సెక్రటరి గాదిరాజు బాబు, ఉపాధ్యక్షులు జి.పాండురంగరాజు హెచ్ఐవిపై ప్రజల్లో అవగాహన కలిగించాలని సూచించారురు. పాలకవర్గ సభ్యులు పి.రామ కృష్ణంరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతకుమారి ఎన్ఎస్ఎస్ అధికారులు చెల్లబోయిన రంగారావు, అనిల్ దేవ్, కె.సత్యనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాలలో: ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారిని సమాజం నుండి తరిమికొట్టాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీకాంతం, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ పి.రాజశేఖర్, డాక్టర్ అరవిందకుమార్, పి.అమూల్యరావు, ధనుంజయ్, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సిఎస్ఎన్ కళాశాలలో : డాక్టర్ సిఎస్ఎన్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ డాక్టర్ చీదే సత్యనారాయణ మాట్లాడుతూ సమాజానికి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సకుమళ్ల సత్యనారాయణ, బొమ్మదేవర ప్రభాకర్ రావు, చెరుకువాడ రంగసాయి, జితేంద్ర, దుర్గాప్రసాద్, నందమూరి రాజేష్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఏలూరులో : ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎయిడ్స్, క్షయ నియంత్రణ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ తో కలిసి డిఎంహెచ్ఓ డాక్టర్ శర్మిష్ట జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక ఇండోర్ స్టేడియం వద్ద ఎయిడ్స్‌ను నియంత్రించాలని శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా ఎయిడ్స్, టి.బి. నియంత్రణ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ అసమానతలను అంతం చేద్దాం.. ఎయిడ్స్‌ను నిర్మూలిద్దాం అనే నినాదంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ నియంత్రణ కోసం పాటుపడుతున్న పలు సంస్థల ప్రతినిధులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఎడి రాకాడ మణి, క్రీడాభివృద్ధి సంస్థ చీఫ్ కోచ్ బి. శ్రీనివాసరావు ఒడ్ క్రాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో: ఎయిడ్స్ నియంత్రణకు అవగాహన కల్పించాలని ముదినేపల్లి ఎస్సై డి వెంకట్ కుమార్ అన్నారు.ఏపీఎస్ ఏసిఎస్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం వారి సౌజన్యంతో అంతర్జాతీయ హెచ్ఐవి, ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ స్టేషన్, సచివాలయం, పిహెచ్సి సిబ్బంది ఎర్ర రిబ్బన్లు ధరించి ఎయిడ్స్ నిరోధానికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ముదినేపల్లి సచివాలయం పరిధిలో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీలు నిర్వహిం చారు. ఎయిడ్స్ రోగుల పట్ల వివక్షత చూపకుండా వారిని ఆదరించాలని ఎస్సై అన్నారు. వైసిపి రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ బిక్షాలు మాట్లాడుతూ ఎయిడ్స్ బాడిన పడకుండా యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్స్ సిహెచ్ నాగలక్ష్మి, చంద్రావతి, వైద్య సిబ్బంది , మహిళలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలకొల్లులో: ప్రపంచ హెచ్ఐవి దినోత్సవం సందర్భంగా పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పర్యవేక్షణలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహారం నిత్యావసరాలు పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. స్థానిక క్లాత్ మర్చంట్ భవనంలో సుమారు 100 మంది హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహారాన్ని ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో కోడి విజయ భాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కామిశెట్టి అయ్యప్ప నాయుడు పాల్గొన్నారు.

గణపవరంలో : ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పై అవగాహన పెంచుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా సిపి పిహెచ్సి(పిఎంపి) జిల్లా అధ్యక్షులు ఏ ఆర్ కె పరమేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పశ్చిమగోదావరి జిల్లా, గణపవరం మండలం (పిఎంపి అసోసియేషన్) సి పి పిహెచ్ పి, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గణపవరం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఎంపి అసోసియేషన్ గణపవరం మండల అధ్యక్షులు మండా సత్యనారాయణమూర్తి, సెక్రెటరీ వి. శివ శ్రీనివాసరావు, గణపవరం పీహెచ్ సివైద్యాధికారి డాక్టర్లు పి. హెచ్ ఆర్ ఎస్ సంతోష్ నాయుడు, సి హెచ్ ఓ జె విల్సన్ బాబు, ఎం ఎస్ యోహన్ ,కృష్ణ, నల్లయ్య, ప్రభాకర్ రావు, కొటకల అప్పారావు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తణుకులో : ఎయిడ్స్ వ్యాధికి నివారణ ఒక్కటే మార్గమని స్థానిక ఎస్ కే ఎస్ డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఎస్ కె ఎస్ డి మహిళా కళాశాల ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ విభాగాల విద్యార్థినులు ఎయిడ్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి హెచ్ఐవి వైరస్ వల్ల వస్తుందని, మనిషి శరీరంలోని సి.డి 4 కణాలు 200కు కన్నా తక్కువగా ఉన్నప్పుడు మాత్రమే ఈ వ్యాధిని గుర్తించగలమని, వ్యాధి నిరోధక శక్తి క్షీణిస్తుందని తెలిపారు. అనంతరం యన్. సి. సి, యన్. యస్. యస్ విభాగాల విద్యార్థినులు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, యన్. సి. సి ఆఫీసర్ లెఫ్టినెంట్ యు. లక్ష్మీ సుందరి భాయ్, యన్. యస్. యస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. రమ్య, సిహెచ్ రమేష్ బాబు, ఎన్ ఎస్ ఎస్ క్యాడేట్స్, ఎన్సిసి వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో : ఎయిడ్స్ నివారణపై అవగాహన తప్పనిసరి ఎయిడ్స్ వ్యాధి నివారణపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరిని సీనియర్ సివిల్ జడ్జి వి విఎన్వి లక్ష్మి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, బార్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి వి వి ఎన్ వి లక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.క్షేత్రస్థాయిలో వైద్యులు, వైద్య సిబ్బంది కీలకపాత్ర పోషించాలని సూచించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాడెం వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక చట్టం రూపొందించారన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ చావలి శంకర శాస్త్రి, ప్యానల్ అడ్వకేట్ పి పవన్ కాంత్, డి. శివప్రసాద్, వైద్యులు రమాదేవి,సిబ్బంది ప్రసాద్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ఓటు నమోదుపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు నియోజక వర్గంలోని ఓటర్లు ఓటు నమోదు, ఓటర్ల లిస్టులో మార్పు చేర్పులకు సంబంధించి, ఈనెల 2, 3 తేదీల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పాలకొల్లు ఎలెక్టోరల్ రిటర్నింగ్ ఆఫీసర్ కెసిహెచ్ అప్పారావు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, జిల్లా ఎన్నికల అధికారి నేతృత్వంలో ప్రత్యేక కార్యక్రమాన్ని అనగా శని, ఆదివారాల్లో అన్ని పోలింగ్ స్టేషన్ల సదస్సులు ఏర్పాటు చేశామన్నారు.

ఓటర్ల జాబితాలోని అవకతవకలపై విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-తణుకు: నియోజకవర్గ ఓటర్ల జాబితా లోని అవకతవకలను విచారణ జరిపించాలని కోరుతూ తణుకు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌కు తణుకు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 27న విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ లో ఉన్న ఓటర్ లిస్టు తప్పుల తడకగా ఉందన్నారు. తమ అభ్యంతరాలను పరిగ ణించి రాబోయే తుది ఓటర్ లిస్టులో రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి రాంబాబు, తాతపూడి మారుతీరావు,బట్టపల్లి నాగరాజు, బోళ్ల శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

చిన్నంపేటలో రోడ్ల అభివృద్ధి

విశాలాంధ్ర-చాట్రాయి: చిన్నంపేటలో శివపురం రోడ్డులో ఉన్న బలహీన వర్గాలు , ముస్లింల నివాస ప్రాంతాల్లో చిన్నం రామ కోటయ్య ఆధ్వర్యంలో రోడ్లను అభివృద్ధి చేశారు. శుక్రవారం చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో బలహీన వర్గాలు , ముస్లింల నివాస ప్రాంతాల్లో అంతర్గత రోడ్లను అభివృద్ధి చేశారు.కార్యక్రమంలో చిన్నంపేట మాజీ సర్పంచ్ కునికేరి నాగమల్లేశ్వరరావు (డాక్టర్ బాబు) పాల్గొన్నారు.

వీఆర్వో చిన్నం రామకోటయ్య అనుచరులకు మధ్య వాగ్వాదం

ఇటీవల చిన్నంపేట గ్రామానికి వచ్చిన రామకోటయ్య వద్దకు శివపురం రోడ్డులోని ముస్లిం నివాస ప్రాంతాలకు చెందిన యువకులు రామకోటయ్య వద్దకు వచ్చి మా వీధిలలో కంకర పోయించాలని కోరడంతో స్పందించిన రామకోటయ్య శుక్రవారం మధ్యాహ్నం నుంచి గ్రావెల్ తోలిస్తుండగా చిన్నంపేట వీఆర్వో రహదారిలో ఉన్న గాంధీ విగ్రహం వద్దకు వచ్చి గ్రావెల్ వాహనాలను ఆపడంతో రామకోటయ్య అనుచరులు మాజీ సర్పంచ్ కునికేరి నాగమల్లేశ్వరరావు, సృజన రావులు వీఆర్వోతో మాట్లాడుతూ తాము సొంతానికి తోలుకోవడం లేదని చిన్నం రామ కోటయ్య ఆధ్వర్యంలో రోడ్లు అభివృద్ధి చేస్తున్నాం మట్టి తోలుకొని వ్యాపారం చేసేవాళ్లు గ్రావెల్ తోలుతుంటే అప్పుడు మాట్లాడకుండా సహాయం చేసే వాళ్ళను ఆపడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కరాటేలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ఏలూరు : సికో షోటోఖాన్ అడ్వాన్స్ కరాటే దు ఇండియా ఆధ్వర్యంలో ఎస్.కె. ఎస్.డి. మహిళా కళాశాల తణుకులో నిర్వహించిన స్టేట్ లెవెల్ టోర్నమెంట్‌లో మొత్తం 1400 మంది పాల్గొనగా స్థానిక శ్రీచైతన్య పాఠశాల, శాంతినగర్ విద్యార్థులు కట్ట, కుమతే విభాగాలలో 14 మంది పాల్గొనగా 16 బంగారు పతకాలు, నాలుగు వెండి పథకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.శివకుమారి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక అభినందన సభను ఏర్పాటు చేశారు. చైతన్య విద్యాసంస్థల ఎ. జి ఎం. సుంకర పార్థసారథి,రీజనల్ ఇంచార్జ్ సిహెచ్. ఉదయభాస్కర్, జోనల్ ఎకడమిక్ కోఆర్డినేటర్ సి.హెచ్ .వెంకటేశ్వరరావు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కరాటే మాస్టర్ శ్రీనివాస్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సభలో జోనల్ ఎకడమిక్ డీన్ జే .సంజీవ్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, ప్రైమరీ ఇన్‌చార్జి సరీనా తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లు మరింత బాధ్యతగా పనిచేయాలి

విశాలాంధ్ర-పోడూరు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు కార్డుదారులకు పనులు కల్పించడంలోనూ రికార్డుల నిర్వహణలోనూ పొరపాట్లకు తావివ్వకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని జిల్లా విజిలెన్స్ అధికారి ఏవి విజయలక్ష్మి అన్నారు. పోడూరు మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ ని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పరిషత్ అధ్యక్షురాలు సబ్బితి సుమంగళి సాగర్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు కార్డుదారులందరికీ సమానంగా పనులు కల్పించాలన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ టి వి రాజేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలలో జరిపిన సామాజిక తనిఖీల్లో గుర్తించిన పొరపాట్లను ఫీల్డ్ అసిస్టెంట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. డిఆర్ డి ఎ జిల్లా అధికారి మురళీ కృష్ణ సోషల్ ఆడిట్ ఎస్ ఆర్ పి కె మన్మథరావు, ఏ సాగర్, ఏ ఆనంద్ , ఎంపీడీఓ కార్యాలయం అకౌంటెంట్ ఎం పల్లారావు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తుపాను ప్రభావంతో రైతులు అప్రమత్తతతో ఉండాలి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: రాబోయే మూడు, నాలుగు రోజుల్లో తుపాను ప్రభావం ఉంటుందని, రైతులందరూ కోసిన ధాన్యాన్ని భద్ర పరుచుకోవాలని మండల వ్యవసాయాధికారి కే.వి.ఎన్.పోశారావు సూచించారు.శుక్రవారం మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో రైతుల తో సమావేశం ఏర్పాటు చేశారు.లక్కవరం గ్రామంలో సర్పంచ్ గెల్లా వెంకటరమణ అధ్యక్షతన రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా వ్యవసాయాధికారి పోశారావు మాట్లాడుతూ ఈ సార్వా సీజన్లో జంగారెడ్డిగూడెం మండలంలో 11,410 ఎకరాలలో వరి సాగు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్కవరం ఉప సర్పంచ్ నిమ్మ రామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు బిడి దుర్గారావు,దల్లి నాగేశ్వరావు,నిమ్మ గుర్నాథరావు, చల్లా దుర్గారెడ్డి, ప్రజా ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా

విశాలాంధ్ర-ఆచంట: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీవో ఎన్ నర్సింహ ప్రసాద్ తెలియజేశారు. ఈనెల 15న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి పెద్ద మొత్తంలో రిజిస్ట్రేషన్ జరగాలని ఉద్యోగులకు ఆదేశించారు. ఉద్యోగులు ఈ కార్యక్ర మానికి అనర్హులు అని తెలిపారు.

క్షీరారామంలో లక్ష్మీ గణపతి హెూమం

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు పంచారామక్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం సంకట హర చతుర్థి సందర్భముగా లక్ష్మి గణపతి హెూమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ హెూమంలో 22 మంది దంపతులు పాల్గొన్నారు. వీరికి శ్రీస్వామి వారి శేష వస్త్రములు ప్రసాదములు అందజేశారు. ఈపూజా కార్యక్రమ ఏర్పాట్లను ఆలయ ధర్మకర్తల చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, కార్య నిర్వహణ అధికారి యాళ్ళ సూర్యనారాయణ, పర్యవేక్షించారు. ఈ హెూమాన్ని యాజ్ఞికబ్రహ్మ భమిడిపాటి వెంకన్న దగ్గరుండి నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-దేవరపల్లి: అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం దేవరపల్లి బిహెచ్ఎస్ఆర్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు ఎయిడ్స్ పై ర్యాలీ నిర్వహించారు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ కళాశాల నుండి మెయిన్ రోడ్డు మీదుగా గోపాలపురం సెంటర్ వరకు కొనసాగింది దాదాపు రెండు కిలోమీటర్లు జరిగిన ఈ ర్యాలీలో ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని గట్టిగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బీడీఎన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం రోజున ర్యాలీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎయిడ్స్ పై తమ కళాశాల విద్యార్థులు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ పి రాము ఎస్ వెంకటేష్ కే సూర్యరావు అనిల్ రాజు మహేందర్ ఈ శ్రీనివాస్ ఇంకా విద్యార్థులు పాల్గొన్నారు

పరంజ్యోతి ఆదర్శనీయులు

విశాలాంధ్ర - రాజానగరం : ప్రజల సమస్యలపై ప్రతినిత్యం పోరాడిన కామ్రేడ్ గొర్రెల పరంజ్యోతి ఆదర్శనీయులనీ అఖిల భారత రైతు కూలీ సంఘం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ అన్నారు.అఖిల భారత రైతు కూలీ సంఘం, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మరుకుర్తి వీరలక్ష్మి అధ్యక్షతన విప్లవకారుడు గొర్రెల పరంజ్యోతి 18వ వర్ధంతి వేడుకలనీ పురస్కరించుకుని మండలంలోని పాత తుంగపాడు గ్రామంలో శుక్రవారం జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ ఆనాటి పోరాట విషయాలను గుర్తు చేసుకున్నారు.జిల్లా అధ్యక్షులు జన్నుపల్లి సత్తిబాబు,జిల్లా నాయకులు మల్లవరపు రాజు మాట్లాడుతూ పరంజ్యోతి గోకవరం నుండి కోరుకొండ వరకు జరిగే భూ పోరాటాలు కూలి పోరాటాలు ఇళ్ల స్థలాలు పోరాటాలు సాగించాడని అనేక విజయాలు సాధించారని చెప్పారు.పరంజ్యోతి ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.తొలుత పరంజ్యోతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుద్దిసేపు మౌనం పాటించారు. ఈ సమావేశంలోఅఖిల భారత రైతు కూలీ సంఘం,సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాశక్తి పథకాల ప్రయోజనంపై ప్రచారం

విశాలాంధ్ర - అనపర్తి : టిడిపి మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకాల ద్వారా మహిళలకు కలిగే ప్రయోజనాలను టిడిపి మహిళా నేతలు ఇంటింటికి వెళ్లి వివరించారు. శుక్రవారం మహేంద్రవాడలో మహాశక్తి పథకాల ద్వారా కలిగే లబ్దిని వివరించి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని మహిళా నేతలు విజ్ఞప్తి చేశారు.కాగా వైసిపి నుండి టిడిపిలో చేరిన పలువురికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అభివృద్ధి, సంక్షేమానికి ఏపీ ఆదర్శం

విశాలాంధ్ర - కాకినాడ : అభివృద్ధి-సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ పేర్కొన్నారు. స్థానిక 30వ డివిజన్‌కు సంబంధించి బ్రహ్మం ఆలయం వద్ద సంక్షేమ పథకాల లబ్ధిదారుల సమావేశం శుక్రవారం జరిగింది. కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్సార్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఏఎంసీ ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సంబంధించిన ప్రదర్శన ఫలకాన్ని ఎమ్మెల్సీ పద్మశ్రీ, నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీ పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి మాట్లాడుతూ సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ద్వారా కుల, మత రాజకీయాలకు అతీతంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారన్నారు. గడచిన నాలుగేళ్ళలో 30వ డివిజన్‌లో రూ.25 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ రాగిరెడ్డి బన్ని, త్రిపురసుందరి ఆలయ కమిటీ ఛైర్మన్ పెద్ది రత్నాజీ, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ పోరాడాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి బాలాజీ చౌక్ వరకు శుక్రవారం వైద్యులు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలాజీ చౌక్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శైలజ, వైద్యులు పాపారావు, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ యార్లగడ్డ రవి, అనిల్, ఆదిబాబు, జగదీష్, ప్రసాద్, మధు, సిహెచ్, పిహెచ్సి హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

మూలపేటలో వీక్షిత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కొత్తపల్లి మండలం మూలపేట కొత్త మూలపేట గ్రామాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి.వెంకటనారాయణ మాట్లాడుతూ. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న 17 సంక్షేమ పథకాలను ప్రజలందరికీ తెలియజేయాలనే దృఢ సంకల్పంతో జిల్లాలో మూడు వాహనాలను ఏర్పాటు చేశారని తెలియజేశారు. దీనిలో భాగంగా మూలపేట, కొత్త మూలపేటలలో సమావేశం ఏర్పాటు చేసామని ప్రజలకు తెలియజేశారు. ప్రధానమంత్రి కల్యాణ అన్న యోజన, ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ సరఫరా, ప్రధానమంత్రి జనదన ఖాతాలు, ప్రధానమంత్రి కిసాన్ యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం, ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన పథకంల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటనారాయణ, పంచాయతీ విస్తరణాధికారి ఎమ్మెస్ భాస్కర్, వ్యవసాయ అధికారి జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : బావిలోకి దూకి వివాహిత మహిళ ఆత్మహత్య ప్రయత్నం చేసిన సంఘటన కొత్తపల్లి మండలం కుతుకుడు మిల్లీలో శుక్రవారం చోటు చేసుకుంది. కొత్తపల్లి ఎస్ఐ స్వామి నాయుడు తెలిపిన వివరాలు ప్రకారం. కుతుకుడి మిల్లి గ్రామంలో అద్దె ఇంట్లో ఉంటున్న కాకాడ వెంకటలక్ష్మి భర్త కొండా బాబుతో కలిసి నివాసం ఉంటున్నారు. అయితే శుక్రవారం మధ్యాహ్నం వెంకటలక్ష్మి బావిలోకి దూకిన విషయం తెలిసిన వెంటనే కొత్తపల్లి ఎస్సై స్వామి నాయుడు సంఘటన స్థలానికి సిబ్బందితో చేరుకుని నిచ్చెన సహాయంతో యువతని బయటకు తీసి ప్రాణాలను కాపాడి భార్యాభర్తలు ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్సై వెంట వైసీపీ మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్. రైటర్ శ్రీనివాసు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు, ఎల్లుండి ఓటరు నమోదు ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర - సామర్లకోట : డిసెంబర్ 2, 3 తేదీలు శని, ఆది వారాల్లో కొత్త ఓటరు నమోదు, జాబితాల సవరణకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్టు సహాయ ఎన్నికల అధికారి తహసిల్దార్ ఎస్ఎల్ఎన్ కుమారి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆమె ఒక ప్రకటనలో తెలుపుతూ ఎన్నికల సంఘం సూచనల మేరకు శని, ఆది వారాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బూత్ లెవెల్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ అందుబాటులో ఉంటారన్నారు. 2024 జనవరి ఒకటో తేదీకి 18 సంవత్సరాల నిండి ఇప్పటివరకు ఓటు నమోదు చేసుకొని వారు ఫారం-6 ద్వారా ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే వాటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలకు సంబంధించి ఫారం-8 ద్వారా ఓటర్లు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో రెండు రోజులపాటు బిఎల్వోలు అందుబాటులో ఉంటున్నందున ఓటర్లు వారి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తహసిల్దార్ కుమారి తెలియజేశారు.

రబీసాగు పై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర - పిఠాపురం రూరల్ : పిఠాపురం మండలం మంగుతుర్తి గ్రామంలో వ్యవసాయ అధికారి ఎస్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. నీటి లభ్యత కొరత కారణంగా రైతులు ఏ విధంగా ముందుగానే జాగ్రత్త పడాలనె విషయంపై వారికి అవగాహన కల్పించడం జరిగింది. వరి బదులుగా మేరక భూముల్లోని అపరాలు సాగు చేయవలసి ఉన్నదిగా సూచించడం జరిగినది దీని ద్వారా రైతులు లాభాన్ని పొందవచ్చని అనంతరం కుమారపురం గ్రామంలోని వరునాట్లు పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. సోమవారం నుండి తుఫాన్ సూచనలు వుండడంతో కళ్ళల్లోని ధాన్యాన్ని ఏ విధంగా భద్రపరచారలి విషయం పై వారికి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ఏడిఏ పి. స్వాతి, మండల వ్యవసాయ అధికారి ఎ. అచ్యుత్ రావు, విఎఎ దుర్గాప్రసాద్, చిరంజీవి పాల్గొన్నారు.

ఆడుదాం...ఆంధ్రాలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 15వ తేదీ నుంచి చేపట్టే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో మండలంలోని ఆయా గ్రామాల యువత భాగస్వాములు కావాలని పెద్దాపురం మండల విస్తరణాధికారి కె రాజశేఖర్ అన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడలకు సంబంధించి మండలంలోని కాండ్రకోట గ్రామంలో శుక్రవారం క్రీడా మైదానం అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో క్రీడా ప్రతిభ ఉంటుందన్నారు. వాటిని వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల వారీగా క్రీడా పోటీలును నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ యువత క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయిలో పెద్దాపురం మండలానికి గుర్తింపు తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం కాండ్రకోట, పులిమేరు, దివిలి పంచాయతీ కార్యాలయాల్లో ఆడుదాం..ఆంధ్రాపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాండ్రకోట విద్యాకమిటీ చైర్మన్ వీరబాబు, పంచాయతీ కార్యదర్శులు బషీర్. బ్రహ్మం, చిట్టిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొనారు.

అడుదాం ఆంధ్ర క్రీడాసామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-కొవ్వూరు : ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల నిర్వహణకు సంబంధించి క్రీడా సామాగ్రిని కొవ్వూరు ఎంపీపీ కాకర్ల నారాయుడు శుక్రవారం అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కే సుశీల నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎస్.నాగరాజు, పీడిలు ఆలీ, ఎస్. సురేష్, పీటీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-గోకవరం : ప్రపంచ ఎయిడ్స్‌డే సందర్భంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోకవరం, కొత్తపల్లి పి.హెచ్.సి. ఎమ్.పి.హెచ్.ఈ.ఓలు మూర్తి, శంకర్ పాల్గొన్నారు. ఈ సంవత్సరం స్లోగన్ "లెట్ కమ్యూనిటీస్ లీడ్" అనే నినాదంతో ప్రజలందరూ ఎయిడ్స్ ను తరిమికొట్టి సమాజంలో ఆరోగ్య కరమైన అలవాట్లు పెంపొందించుకొని ఎయిడ్స్ నిర్మూలించుటలో ముందడుగు వేయాలని తెలిపి సిబ్బంది అందరితో నినాదాలు చేయించారు. కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పిలు రమ్య,అనూష హెల్త్ అసిస్టెంట్లు పవన్, రమణ, ఏ.ఏన్.ఎమ్.లు నాగలక్ష్మి,సూర్య శివాజీ, అబ్రహం, ఆశాలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తమ ఆఫరింగ్‌ను మెరుగుపరుస్తున్న గోద్రెజ్ క్యాపిటల్ నిర్మాణ్

విశాలాంధ్ర-రాజమండ్రి: గత దశాబ్దంలో, భారతదేశంలో చిన్న వ్యాపారాల కోసం రుణ లభ్యత అంతరాలను (క్రెడిట్ గ్యాప్)ను తగ్గించడంలో గణనీయమైన పురోగతి సాధించబడింది. భారతీయ వ్యాపారంలో 125 సంవత్సరాలకు పైగా గొప్ప చరిత్ర కలిగిన గోద్రెజ్ గ్రూప్ సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది. గోద్రెజ్ బ్రాండ్‌పై భారతీయ వినియోగదారుల విశ్వాసంతో 'నేషన్-బిల్డింగ్' అనే సిద్ధాంతంతో ముందుకు వెళున్న గోద్రెజ్ క్యాపిటల్, దాని భాగస్వామ్య నెట్‌వర్క్‌ను గణనీయంగా విస్తరించడం ద్వారా తన నిర్మాణ్ ప్లాట్‌ఫారమ్‌పై పెద్ద ఎత్తున అంచనాలు పెట్టుకుంది. డీ బీ ఎస్ బ్యాంక్ ఇండియా, వీసా, అమెజాన్ మరియు ఇతర పరిశ్రమల ప్రముఖులతో భాగస్వామ్యాలు ఎం ఎస్ ఎం ఈ యజమానులకు వృద్ధి అవకాశాలను అందించేందుకు కృషి చేస్తోంది.

హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : సమాజం నుండి హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి తరిమికొట్టాలని, ఎయిడ్స్ నివారణ బాధ్యత ప్రతి ఒక్కరిదీ అని రాచపల్లి పిహెచ్సి వైద్యురాలు వై గీతా సుధ అన్నారు. ప్రత్తిపాడు మండలం రాచపల్లి పిహెచ్సి వద్ద ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పిహెచ్సి సిబ్బంది మరియు ప్రత్తిపాడు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు, న్యాయవాదులు మాట్లాడుతూ సురక్షిత దాంపత్య జీవితం, అక్రమ సంబంధాలకు దూరంగా ఉండడం, భారత దేశ సంస్కృతికి, వివాహ వ్యవస్థకు ప్రాధాన్యత ఇస్తూ జీవిత భాగస్వామితో మాత్రమే దాంపత్య జీవితం కలిగి ఉంటే ఎయిడ్స్ వ్యాధితో భయమే లేదన్నారు. క్రమం తప్పకండా మందులు వాడితే ఎయిడ్స్ వ్యాధితో ప్రమాదం లేదని సాధారణ జీవితం గడపొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు బి. మాణిక్యం, నారా కుమారి, టి. వీరన్న ఇతర వైద్య సిబ్బందితో పాటు న్యాయవాదులు బుగత శివన్నారాయణ, బొంగులూరి మధుబాబు, మల్లేశ్వరరావు, వరలక్ష్మి, కోర్టు సిబ్బంది శ్రీలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.